క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పర్యటన

ఆత్మకూరు: ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మంగళవారం పట్టణంలో పలు ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటలకు స్థానిక శ్రీధర్ గార్డెన్స్‌లో నిర్వహించే నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశంలో ఎమ్మెల్యే దిశానిర్దేశం చేయనున్నారు. అక్కడే టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలోని 58 దేవాలయాలకు మంజూరైన నిర్మాణ పనులు, మరమ్మతు పనులపై దేవదాయశాఖ జిల్లా అధికారులు, ఆయా ఆలయాల కమిటీ చైర్మన్లతో సమీక్ష సమావేశం జరుగుతుంది. అనంతరం 11.30 గంటలకు ఆత్మకూరు బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటారని ప్రకటనలో వివరించారు.

లోకాయుక్త విచారణకు ఆదేశం

సంగం: సంగం పంచాయతీలో 2010 నుంచి 2022 వరకు జరిగిన అభివృద్ధి పనుల విషయంలో సుమారు రూ.6 కోట్ల మేర నిధులు దుర్వినియోగంపై లోకాయుక్త విచారణకు ఆదేశించింది. మంచినీటి సరఫరా మోటార్ల రిపేర్లు, విద్యుత్ బిల్లులు, ఎల్‌ఈడీ బిల్లులు, నిర్వహణ, పారిశుద్ధ్య సామగ్రి, విద్యుత్ పరికరాలు, గ్రామ పంచాయతీ ఎస్‌ఆర్‌జీఎస్ నిధులతో నిర్వహించి పనలకు నేరుగా చెల్లింపులు చేయడం, ఇంటి పన్నుల వసూలు, ఇతర శాఖల ద్వారా వచ్చిన నిధులకు గ్రామ పంచాయతీలో ఎలాంటి రికార్డులు లేకపోవడంతో గ్రామానికి చెందిన అనుమాలశెట్టి రామారావు ఫిర్యాదు మేరకు లోకాయుక్త సంగంలో విచారణ చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించడం జరిగింది.

త్వరపడి పంటలు వేయొద్దు

చేజర్ల: మండలంలోని రైతులు త్వరపడి వరి, ఇతర పంటలు సాగు చేయొద్దని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సోమశిల ప్రాజెక్ట్ సబ్ డివిజన్ నంబర్-1 కలువాయి అంకమరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న జరిగిన ఐఏబీ సమావేశంలో సోమశిల దక్షిణ కాలువ ఆయకట్టు పంట సాగుకు ఎటువంటి నీటి కేటాయింపు జరగలేదన్నారు.

కబడ్డీ కోచింగ్ క్యాంపు

కావలి: స్థానిక విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో అండర్ -17 బాలుర, బాలికల కబడ్డీ కోచింగ్ క్యాంప్‌ను సోమవారం కావలి డిప్యూటీ డీఈఓ పి.రఘురామయ్య ప్రారంభించారు. త్వరలో చిత్తూరు జిల్లాలో జరిగే అంతర్ జిల్లా కబడ్డీ పోటీల్లో పాల్గొనే నెల్లూరు జట్లకు ప్రత్యేక కోచింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డీఈఓ చెప్పారు.

వలంటీరు ఖాళీలకు ఇంటర్వ్యూలు

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఖాళీగా ఉన్న ఆరు వలంటీరు ఉద్యోగాల కోసం సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. కమిషనర్ బల్లి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మున్సిపల్ ఏఈ వరలక్ష్మి, మెప్మా సీఈఓ మాధవి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వారి అర్హత సర్టిఫికెట్లు పరిశీలించారు.

యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం

దుత్తలూరు: భారత చైతన్య యువజన పార్టీ రైతు సంక్షేమం, యువతకు ఉద్యోగాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపకుడు బోడె రామచంద్రయాదవ్ తెలిపారు. సోమవారం ఆయన మండలంలోని నర్రవాడకు వచ్చారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని రెండు కుటుంబాలు పాలిస్తున్నాయని, కుటుంబ పాలనకు స్వస్తి పలకాలన్నారు. అనంతరం శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. జిల్లా బీసీవై నాయకులు బెల్లంకొండ చిన్నయ్య, సోమగోపాల్, తిప్పిరిబోయిన రమేష్ యాదవ్, యాదవ సంఘ ట్రస్ట్ అధ్యక్షుడు బొమ్మి నాగకిషోర్‌యాదవ్ పాల్గొన్నారు.

సర్కారు విద్యాలయాలు

'భవిష్యత్ తరాలకు మనమిచ్చే విలువైన ఆస్తి చదువు' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బలంగా విశ్వసిస్తున్నారు. అందుకే ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు నడుంబిగించారు. గత పాలకులు ప్రభుత్వ విద్యను సమూలంగా నిర్వీర్యం చేశారు. పేదోడికి విద్య అందని ద్రాక్షగా మారింది. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చుతూ నాడు-నేడు ప్రణాళికతో ప్రభుత్వ బడులను కార్పొరేట్‌కు మిన్నగా వసతులు కల్పించి విద్యాలయాలుగా తీర్చిదిద్దుతున్నారు.

- నాడు-నేడుతో కొత్త రూపుదిద్దుకున్న ప్రభుత్వ విద్య
- నియోజకవర్గంలో రెండు విడతల్లో 336 పాఠశాలల అభివృద్ధి
- రూ.82 కోట్లు వ్యయంతో సకల వసతులు కల్పన
- పాఠశాలల్లో పెరుగుతున్న విద్యార్థుల శాతం



గతంలో ఉప్పలపాడు పాఠశాల దుస్థితి



నాడు-నేడులో రూపు మారిన ఉప్పలపాడు ఎంపీపీ పాఠశాల

సోమశిల: ప్రభుత్వ బడులు రూపు రేఖలు మారాయి.. మారుతున్నాయి. గత ప్రభుత్వాలు విస్మరించిన ప్రభుత్వ విద్యా వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నత స్థాయికి చేర్చేందుకు చర్యలు చేపట్టారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యాలయాలుగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. నిన్నా.. మొన్నటి వరకు కనీస సౌకర్యాలు లేక ఎప్పుడూ కూలిపోతుందోనన్న భయంతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు మన బడి నాడు-నేడు ద్వారా సకల సౌకర్యాలు ఒనకూరాయి. గతంలో ఈ పాఠశాలల్లో పాఠశాల క్రీడా మైదానాలు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మరుగుదొడ్లు సౌకర్యాలు లేక ముళ్లపొదలను ఆశ్రయించే పరిస్థితి నుంచి అత్యాధునిక మరుగుదొడ్ల నిర్మాణాలు జరిగి విద్యార్థులందరికి అందుబాటులోకి వచ్చాయి. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు కింద మరుగుదొడ్లు, గ్రీన్ బోర్డ్స్, ప్లే గ్రౌండ్స్, డిజిటల్ క్లాస్ రూం ఇలా విద్యార్థులు చదువుకునేందుకు అన్ని సౌకర్యాల ఏర్పాటుతో ఆహ్లాదకర వాతావరణంలో అక్కడ విద్యాబోధనలు జరుగుతున్నాయి. దీనికి తోడు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా నాణ్యమైన, పౌష్టికాహారం అందిస్తున్నారు. విద్యా కానుక కిట్లతో పుస్తకాల నుంచి తదితర మెటీరియల్స్‌ను ఉచితంగా అందజేస్తున్నారు. ఇంగ్లిష్ మీడియం, సీబీఎస్‌ఈ వంటి నాణ్యమైన చదువులు ప్రవేశ పెట్టి చదివిస్తున్నారు. అమ్మఒడి పథకంలో తల్లుల ఖాతాల్లో ఏటా రూ.15 వేల అందజేయడంతో ప్రతి పేదింటి బిడ్డను ప్రభుత్వ బడుల్లో చదివించేందుకు ముందుకు వస్తున్నారు. ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో డ్రాప్ అవుట్స్ శాతం తగ్గడమే కాక ప్రైవేట్ వైద్యశాల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు అడ్మిషన్లు పెరుగుతున్నాయి.



గతంలో ఉన్న మరుగుదొడ్ల పరిస్థితి



ఆధునిక వసతులతో మరుగుదొడ్లు

నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధి

మండలం	మొదటి విడత		రెండో విడత	
	పాఠశాలలు	నిధులు	పాఠశాలలు	మంజూరైన నిధులు
అనంతసాగరం	22	రూ.4,73,03,000	35	రూ. 9,86,47,000
మర్రిపాడు	24	రూ.4,87,49,000	47	రూ. 13,08,57,000
సంగం	21	రూ.4,45,72,000	27	రూ. 2,51,03,000
ఏఎస్ పేట	29	రూ.7,85,03,000	25	రూ. 7,85,03,000
చేజర్ల	20	రూ.2,05,58,000	21	రూ. 2,99,91,000
ఆత్మకూరు	27	రూ.6,68,68,000	38	రూ. 15,03,25,000
మొత్తం	143	రూ.30,65,53,000	193	రూ. 51,34,26,000

336 పాఠశాలల అభివృద్ధి

ఆత్మకూరు నియోజకవర్గంలోని రెండు విడతల్లో 336 పాఠశాలలకు నాడు-నేడు ద్వారా నిధులు మంజూరయ్యాయి. తొలి విడతలో 143 పాఠశాలలకు రూ.30,65,53,000, రెండో విడతలో 193 పాఠశాలలకు రూ.51,34,26,000 నిధులు విడుదల కాగా నాడు-నేడు కింద పనులు మంజూరైన పాఠశాలల్లో అత్యధిక శాతం పనులు పూర్తయ్యాయి. విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. ఒక్కొక్క పాఠశాలలో రూ.లక్షలు వెచ్చించి విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు అన్ని ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ స్కూళ్లకు రావడానికి విద్యార్థులు ఇష్టపడుతున్నారు. ఇలాంటి ఆహాదకరమైన వాతావరణంలో చదువుకోవడం చాలా ఆనందంగా ఉందని చెబుతున్నారు.

అడ్మిషన్లు పెరుగుతున్నాయి



నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్నారు. దీంతో పాఠశాలల్లో అడ్మిషన్లు పెరుగుతున్నాయి. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన చేసి వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతాం.

– నాగులకుంట చిన్నారెడ్డి, హెచ్‌ఎం, ఉప్పలపాడు, అనంతసాగరం మండలం

నాడు నేడుతో పాఠశాలల అభివృద్ధి



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడంలో భాగంగా మన బడి నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. అనంతసాగరం మండలంలో మొదటి విడతలో 22 పాఠశాలలను, రెండో విడతలో 35 పాఠశాలలకు నిధులు మంజూరు కావడంతో పనులు వేగవంతంగా జరిగి సుందరమైన పాఠశాలలు, అన్ని వసతులతో విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి.

– కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఈఓ, అనంతసాగరం


సర్వాంగ సుందరంగా మారిన అనంతసాగరం ఎంపీపీ పాఠశాల


పాఠశాలలో ఏర్పాటు చేసిన బెంచీలు

జగనన్నతోనే సంక్షేమాలు సాధ్యం

కుల, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటకే తీసుకు వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్ర ప్రదేశ్‌కు మళ్లీ కావాలని, సంక్షేమాలు అమలు చేయడం ఆయన వల్లనే సాధ్యమని పలువురు వక్తలు అన్నారు. కరోనా మహమ్మారి రెండు సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని ఆర్థికంగా కుంగదీసినా సంక్షేమ పథకాలను ఆపకుండా లబ్ధిదారులకు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఒక పింఛన్ మంజూరు కావాలంటే ప్రజలు పడిన పాట్లను గుర్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం వలంటీర్లే లబ్ధిదారులు ఎక్కడ ఉన్నా అక్కడికి తెచ్చిస్తున్న విషయాన్ని నాయకులు గుర్తు చేశారు.


ఆత్మకూరు: నెల్లూరుపాళెం సచివాలయంలో వలంటీర్లకు సర్వే కిట్‌లను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, పార్టీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు కామాక్షయ్య నాయుడు, గంధళ్ల వేణు, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, నాయకులు గడ్డం జనార్దన్, సయ్యద్ జమీర్, శ్రీనివాసులునాయుడు, వెంకటేశ్వర్లు, శివకోటారెడ్డి


ఆత్మకూరురూరల్: మురగళ్లలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పువ్వాడి హరిత, బూత్ కన్వీనర్ తోడేటి అశోక్, కనుపూరుపల్లి, మురగళ్ల నాయకులు శంకరయ్య, పువ్వాడి శ్రీనివాసులునాయుడు, బట్టేపాడు సొసైటీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి


అనుమసముద్రంపేట: శ్రీకొలనులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పులిమి వెంకటరమేష్‌రెడ్డి, రాజవోలు సొసైటీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు కోటిరెడ్డి, సిరిగిరి వెంకటేశ్వర్లురెడ్డి, మాల్యాద్రినాయుడు, రంగారెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు


సంగం: పడమటిపాళెంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్ కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి, ఎంపీడీఓ గోపి, ఈఓపీఆర్‌డీ రమేష్, గాంధీజనసంఘం సర్పంచ్ మానికల చందన్‌కుమార్


అల్లూరు: పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శశిరేఖ, అల్లూరు అధ్యక్షుడు బీద రమేష్‌బాబు, ఎంపీడీఓ శ్రీదేవి, సర్పంచ్ రంజిత్, ఈఓపీఆర్డీ వీరేంద్ర, నాయకులు కొండూరు శీనయ్య, తంబీ వాసు


కావలి: తుమ్మలపెంట-2 గ్రామ సచివాలయం లో ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఏఎంసీ చైర్మన్ ప్రసాద్‌యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు జంపాని రాఘవులు, నాయకుడు శ్రీనివాసులు తదితరులు


కలిగిరి: చిన్నఅన్నలూరులో బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ మాల్యాద్రిరెడ్డి, మండల కన్వీనర్ రవీంద్రారెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ ములకా శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ రాగి కుమారి


మర్రిపాడు: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, సర్పంచ్ రామ్మోహన్, నాయకులు కృష్ణారెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు


సోమశిల: రేవూరులో డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, మండల సచివాలయ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి సర్పంచ్ బుజ్జమ్మ, ఎంపీటీసీ పాణెం శ్రీనివాసులు, నాయకులు రవికుమార్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, సచివాలయ కన్వీనర్ సుజాత, సొసైటీ అధ్యక్షుడు కేతా రామకృష్ణారెడ్డి


చేజర్ల: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ గోతం వెంకట సుబ్బయ్య, జేసీఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ చప్పిడి రామకృష్ణయ్య, చేజర్ల సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, నాయకులు ఆనంద్ రెడ్డి, నాగేశ్వరరావు


దుత్తలూరు: కొత్తపేటలో బోర్డు ఆవిష్కరిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, వెంగనపాళెం సర్పంచ్ వెంగయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ చైతన్య, ఎంపీడీఓ సాయిప్రసాద్, సొసైటీ డైరెక్టర్ సురేంద్ర, నాయకులు తిరుపాల్ నాయుడు, నరసింహారావు


కొండాపురం: సత్యవోలులో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిమ్మిలి రవీంద్ర, ఎంపీటీసీ లెక్కల వెంకటరమణయ్య, నేత మార్తటి వెంటయ్య, వలంటీర్లు గృహసారథులు, సచివాలయ సిబ్బంది


జలదంకి: చామదలలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ మేదరమిట్ల శివలీల, సచివాలయాల మండల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, చామదల సచివాలయ కన్వీనర్ చినలక్ష్మీనరసారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్కా మధన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ పలకూరి సీతారావమ్మ, ఎంపీటీసీ అమరావతి, నాయకులు పి ప్రసాద్, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి పలుకూరి శ్రీనాథ్, కోటా కోటిరెడ్డి, పి రవిచంద్ర


వింజమూరు (ఉదయగిరి) : శంఖవరంలో సంక్షేమ పథకాల బోర్డును ఖావిష్కరిస్తున్న జెడ్పీటీసీ బాలకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ రాజేష్‌బాబు, స్థానిక నేతలు గోపిరెడ్డి వెంకట రమణారెడ్డి, సానం గంగిరెడ్డి తదితరులు

పేదల సంక్షమ సారథి జగనన్న


లబ్ధిదారులకు బుక్‌లెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: రాష్ట్రంలోని పేదలకు వినూత్నమైన సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ సారథిగా గుర్తింపు తెచ్చుకున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలి పట్టణంలోని 9వ వార్డులో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి గడిచిన నాలుగున్నర ఏళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్స్ లేకపోగా, సీట్లు కూడా ఖాళీ లేని పరిస్థితికి ప్రభుత్వ విద్యను బలోపేతం చేశారన్నారు. అవినీతి రహిత నీతివంతమైన పాలన అందిస్తామని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతామని ఇచ్చిన హామీ మేరకు జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. అర్హతలే ప్రమాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని, టీడీపీకి ఏజెంట్లుగా పనిచేసిన వారికి సైతం అర్హత ఉంటే పథకాలు మంజూరు చేసి లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. టీడీపీ నేతలు ప్రజల సొమ్మును తమ ఖాతాల్లోకి మళ్లించుకుని కుంభకోణాలకు పాల్పడితే.. సీఎం జగన్ నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి సొమ్ము జమ చేస్తున్నారని వివరించారు. బాబు వస్తే జాబు వస్తుందని చెప్పి స్కిల్ స్కామ్ పేరుతో రూ.కోట్ల దోచుకుని చంద్రబాబు జైలు పాలయ్యారని గుర్తు చేశారు. పేదల కొనుగోలు శక్తి పెరిగినందున ఆర్థిక సామర్థ్యం పెరిగిందన్నారు. ముఖ్యమంత్రి అంటే ప్రజల ఆస్తులకు ధర్మకర్త వంటి వారని, కానీ చంద్రబాబు వంటి వారు ఊర్లకు ఊర్లను దోచుకుని, ఆలీబాబా దొంగల ముఠా మాదిరిగా దోపిడీ చేశారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తోట శ్రీహరి, వాసిపల్లి ప్రభాకర్‌రెడ్డి, జనిగర్ల మహేంద్రయాదవ్, ఆత్మకూరు కలగయ్య, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి కామయ్య తదితరులు పాల్గొన్నారు.

మెట్ట ప్రాంత అభివృద్ధికి సహకరించండి

- సీఎంను కలిసిన ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి


ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: మెట్ట ప్రాంతం ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కోరారు. సోమవారం సాయంత్రం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నివేదికను అందజేసి వివరించారు. ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలకు సంబంధించిన హైలెవల్ కెనాల్ నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. జిల్లా వరదాయని సోమశిల జలాశయం అప్రాన్ పనులను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలన్నారు. జలాశయం నీరు విడుదలైన సందర్భంగా కాలువలు, చెరువుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలన్నారు. సంగం మండలంలోని అన్నారెడ్డిపాళెం, సిద్దీపురం గ్రామాల్లో జగనన్న కాలనీలకు సంబంధించి భూసేకరణకు నిధులు మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిర్వహించాల్సిన పనులకు రూ.20 కోట్లు అదనంగా మంజూరు చేయాలని కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా సేకరిస్తున్న సమస్యల పరిష్కారానికి సచివాలయానికి ప్రస్తుతం మంజూరు అవుతున్న రూ.20 లక్షలకు అదనంగా మరో రూ.20 లక్షలు పెంచి మొత్తం రూ.40 లక్షలు నిధులు మంజూరు చేయాలని సీఎంను కోరారు.

విద్యుత్ శాఖ ఈఈని కలిసిన నాయకులు



కావలి: విద్యుత్‌శాఖ కావలి డివిజన్ ఈఈగా బాధ్యతలు స్వీకరించిన కేఎస్ బెనర్జీని వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నాయకులు సోమవారం కలిశారు. జిల్లా రీజియన్ సెక్రటరీ జీవీ శివయ్య మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం తమ యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. ఉద్యోగస్తుల గ్రీవెన్స్‌లను త్వరగా వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ ఏ కోటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, కావలి డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ నెల్లూరు రూరల్ డివిజన్ ప్రెసిడెంట్ సాంబశివరావు, జిల్లా, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

ఉదయగిరి అభివృద్ధికి సీఎం జగన్ హామీ

- సీఎంను కలిసిన ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి


తాడేపల్లిలో సీఎంజగన్‌మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి: ఉదయగిరి అభివృద్ధికి పూర్తి సహాయ సహకారం అందిస్తామని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి తెలిపారు. ఆయన సోమవారం రాత్రి తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను సీఎంకు వివరించారు. వింజమూరులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు మంజూరుకు నిధులు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలోని మండలాలు మూడు రెవెన్యూ డివిజన్లలో ఉన్నందున పాలనా పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అన్నీ మండలాలు ఒకే రెవెన్యూ డివిజన్‌లో ఉండే విధంగా కొత్త రెవిన్యూ డివిజన్‌ను ర్పాటు చేయాలని కోరారు. బండగానిపల్లి-ఉదయగిరి ఘాట్ నిర్మాణానికి అటవీ అనుమతులు ఇప్పించాలని సీఎంను కోరారు. ఉదయగిరి-సందవరం, ఆత్మకూరు-వింజమూరు, హసనాపురం-కలిగిరి రోడ్లు విస్తరణకు నిధులు మంజూరు చేసి పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉదయగిరి నియోజకవర్గ కేంద్రాన్ని పర్యాటక పరంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఎంను కోరారు. సోమశిల హైలెల్ కాలువ, పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయరు పనులు త్వరగా జరిగేలా ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాల రాజారెడ్డి సీఎం ను విన్నవించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి



ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను సహృదయంతో పరిశీలించి పరిష్కరించాలని కార్మికులు డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కాంట్రాక్ట్ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. జీతాలు సకాలంలో చెల్లించాలని, 2017-18 అరియర్స్‌లో వాయిదాల పద్ధతిలో చెల్లించాలని కోరారు. ఈపీఎఫ్, ఈఎస్ఐలు ప్రతి నెలా కార్మికుల ఖాతాలకు చెల్లించాలని కోరారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, సీపీఎం నాయకులు హజరత్తయ్య, డేవిడ్‌రాజు, లాలు పాల్గొన్నారు.